# ఒరిస్సా రాష్ట్రం మరియు ఇతరులు

# వర్సెస్

# అర్నాబ్ కుమార్ దత్తా

# జనవరి 24, 1996

# [G.N.రాయ్ మరియు B.L.హన్సారియా, న్యాయమూర్తులు]

సేవా చట్టము:

ఒరిస్సా సర్వీసు కోడ్

R.71 (a) రెండవ నిభందన – P.W.D.లో నమూనా గీయు వ్యక్తి (డ్రాఫ్ట్స్ మెన్) – పదవీ విరమణ వయస్సు – నిర్వహణ, నమూనా గీయు వ్యక్తి (డ్రాఫ్ట్స్ మెన్) 60 సంవత్సరాల వయస్సు వరకు సేవలో కొనసాగడం యొక్క ప్రయోజనాన్ని పొందడానికి కార్మికుడు కాదు – అతను 58 సంవత్సరాల వయస్సు పూర్తయిన తర్వాత పదవీ విరమణ చేయాలి.

ఒరిస్సా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఒరిస్సా రాష్ట్రం ప్రస్తుత అప్పీలు దాఖలు చేసింది, ఇది రాష్ట్ర ప్రభుత్వ సేవలో డ్రాఫ్ట్స్ మెన్ అయిన ప్రతివాదిని 60 సంవత్సరాల వయస్సు వరకు సర్వీసులో కొనసాగించాలని ఆదేశించింది. ఈ న్యాయస్థానం, ప్రస్తుత అప్పీలులో నోటీసు జారీ చేయాలని ఆదేశిస్తూ, ఒరిస్సా రాష్ట్రం మరియు ఇతరులు వర్సెస్ అద్వైత్ చరణ్ మొహంతి మరియు ఇతరుల కేసు విషయంలో ఈ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును దృష్టిలో ఉంచుకుని ఈ విషయాన్ని పరిష్కరిస్తామని పేర్కొంది.

అద్వైత్ చరణ్ మొహంతి కేసు ఆధారంగా అప్పీలును నిర్ణయించరాదని ప్రతివాది తరఫున వాదించారు, ఎందుకంటే ఆ సందర్భంలో P.W.D. యొక్క ఆర్కిటెక్చరల్ మరియు డ్రాయింగ్ శాఖలలో నియమించబడిన కార్మికుడి పదవీ విరమణ వయస్సు అనే అంశంపై 21.5.1974 తేదీన రాష్ట్ర ప్రభుత్వ తీర్మానం వైపు కోర్టు దృష్టిని ఆకర్షించలేదు, 60 సంవత్సరాల వయస్సు వరకు సేవ(సర్వీసు)లో కొనసాగించాల్సిన ఆర్కిటెక్చరల్ బ్రాంచ్ సిబ్బంది వర్గాలలో డ్రాఫ్ట్ మ్యాన్ ఒకటి.

అప్పీలును అనుమతిస్తూ, ఈ కోర్టు

నిర్ణయం: ప్రతివాది 58 సంవత్సరాల వయస్సు పూర్తయిన తర్వాత పదవీ విరమణ చేయాలి. ఒరిస్సా సర్వీస్ కోడ్ లోని సెక్షన్ 71(a) యొక్క రెండవ నిబంధన ప్రకారం, 60 సంవత్సరాల వయస్సు వరకు ఒక కార్మికుడిని సేవలో నిలుపుకునే ప్రశ్నపై ఒరిస్సా రాష్ట్రంలోని ఈ కోర్టు అద్వైత్ చరణ్ మొహంతి మరియు ఇతరుల కేసును వివరిస్తుంది, నిబంధనకు జోడించిన నోట్ యందు ఏర్పడిన 'హస్తకళ' అనే పదం యొక్క అర్థాన్ని పరిశీలించింది, మరియు నియమం యొక్క లక్ష్యం 'హస్త కళాకారుడిని' నాల్గవ తరగతి ఉద్యోగులతో సమానంగా తీసుకువస్తుందని, మరియు అతను మాత్రమే 60 సంవత్సరాల వయస్సు పూర్తయిన తర్వాత పదవీ విరమణ చేయవలసి ఉంటుందని, కానీ గెజిటెడ్ లేదా గెజిటెడ్ కాని మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగి లేదా రెండవ తరగతి లేదా మొదటి తరగతి కూడా కాదని అభిప్రాయపడ్డారు; అందువలన, 60 సంవత్సరాల వయస్సు వరకు సేవలో కొనసాగే ప్రయోజనాన్ని పొందడానికి డ్రాఫ్ట్స్ మాన్ కార్మికుడు కాదు. 21.5.1974 తేదీగల తీర్మానం పట్ల న్యాయస్థానం దృష్టిని ఆకర్షించకపోవడం అనేది ఎటువంటి ప్రాముఖ్యతను కలిగించదు. [894-G; 893-E-F; 894-A-C]

★ఒరిస్సా రాష్ట్రం మరియు ఇతరులు వర్సెస్ అద్వైత్ చరణ్ మొహంతి మరియు ఇతరులు, [1995] Supp.1 SCC 470, వివరించబడినది మరియు ఆధారపడినది.

సివిల్ అప్పీలు అధికారపరిధి: సివిల్ అప్పీల్ నెం.2338/1996.

O.A.నెం.2558(C)/1994 యందు భువనేశ్వర్ లోని ఒరిస్సా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తేదీ 25.11.94 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

A.K.పాండా, అప్పీలుదారు తరపున.

P.N.మిశ్రా, ప్రతివాది తరపున.

న్యాయస్థానం యొక్క తీర్పు వెలువరించినవారు

**హన్సారియా, నాయమూర్తి**. అనుమతి మంజూరు చేయబడింది.

2. నోటీసు జారీ చేయడానికి ఆదేశించేటప్పుడు, C.A.నెం.1497/93 లో 27.1.1995 తేదీన ఈ కోర్టు ఇచ్చిన తీర్పును దృష్టిలో ఉంచుకుని నోటీసు దశలో ఈ విషయాన్ని పరిష్కరిస్తామని

పేర్కొనబడింది, ఇది 1995 Supp (1) SCC 470 ఒరిస్సా రాష్ట్రం మరియు ఇతరులు వర్సెస్ అద్వైత్ చరణ్ మొహంతి మరియు ఇతరుల కేసులో నివేదించబడింది.

3. అయితే, ప్రతివాది తరఫున హాజరైన శ్రీ మిశ్రా, పైన పేర్కొన్న తీర్పు ఆధారంగా అప్పీలును నిర్ణయించలేమని ఒక వైఖరిని తీసుకున్నారు, ఎందుకంటే పైన పేర్కొన్న కేసును నిర్ణయించేటప్పుడు, P.W.D. యొక్క ఆర్కిటెక్చరల్ మరియు డ్రాయింగ్ శాఖలలో నియమించబడిన కార్మికుల పదవీ విరమణ వయస్సు అనే అంశంపై 21.5.1974 నాటి రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానంపై ఈ కోర్టు దృష్టిని ఆకర్షించనందున, ఇందులో డ్రాఫ్ట్స్ మాన్ ఆర్కిటెక్చరల్ విభాగపు సిబ్బందిలో ఒక వర్గం, వీరిని 60 సంవత్సరాల వయస్సు వరకు సేవలో కొనసాగించాల్సిన అవసరం ఉంది.

4. ప్రశ్నార్థకమైన ఈ కేసులో, ఒరిస్సా సర్వీస్ కోడ్ లోని 71(a) వ నియమం యొక్క రెండవ నిబంధన ప్రకారం సాధారణంగా 60 సంవత్సరాల వయస్సు వరకు సేవలో కొనసాగించబడే 'కార్మికుడి' పదవీ విరమణ వయస్సును నిర్ణయించడానికి ఈ కోర్టును పిలిచారు. నిభందనకు జోడించిన నోట్ యందు, 'కార్మికుడు' అంటే ఏదైనా ప్రభుత్వంలో నెలవారీ వేతన రేటుతో నియమించబడిన అత్యంత నైపుణ్యం కలిగిన, నైపుణ్యం కలిగిన లేదా పాక్షిక నైపుణ్యం కలిగిన మరియు నైపుణ్యం లేని హస్తకళాకారుడు అని పేర్కొనబడింది. వివిధ నిఘంటువులలో "హస్తకళాకారుడు" అనే పదం యొక్క అర్థాన్ని పరిశీలించిన తరువాత, ఈ నియమం యొక్క ఉద్దేశ్యం "హస్తకళాకారుడు-కార్మికుడు" ను నాల్గవ తరగతి ఉద్యోగులతో సమానంగా తీసుకురావాలని, అతను మాత్రమే 60 సంవత్సరాలు నిండిన తరువాత పదవీ విరమణ చేయవలసి ఉంటుందని, కానీ గెజిటెడ్ లేదా గెజిటెడ్ కాని మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులు లేదా రెండవ లేదా మొదటి తరగతి కూడా కాదని 12వ పేరాలో పేర్కొన్నారు, హస్తకళాకారులైన వారందరికీ 60 సంవత్సరాల వరకు సేవను నిలుపుకునే ప్రయోజనం ఇస్తే ఇది పట్టణ ప్రణాళిక డైరెక్టర్ లేదా చీఫ్ ఆర్కిటెక్ట్ ను కూడా హస్తకళాకారునిగా పరిగణించగలిగే విధంగా ఉంటుంది. అందువల్ల, ఇతరులతో పాటు, ఒక డ్రాఫ్ట్స్ మాన్ 60 సంవత్సరాల వయస్సు వరకు సేవను నిలుపుకునే ప్రయోజనాన్ని పొందడానికి అతను కార్మికుడు కాదని తీర్పు ఇవ్వబడింది.

5. డ్రాఫ్ట్స్ మాన్ 60 సంవత్సరాల వరకు సేవను నిలుపుకునే ప్రయోజనాన్ని పొందుతారని పైన పేర్కొన్న ప్రభుత్వ తీర్మానం ప్రత్యేకంగా పేర్కొన్నందున, పైన పేర్కొన్న తీర్పు ఆధారంగా అప్పీల్ నిర్ణయించబడకపోవచ్చు, ఎందుకంటే తీర్మానం పట్ల కోర్టు దృష్టిని ఆకర్షించి ఉంటే, కోర్టు భిన్నమైన దృక్పథాన్ని కలిగి ఉండే అవకాశం ఉందని శ్రీ మిశ్రా పేర్కొన్నారు. మేము గౌరవ న్యాయవాదితో

ఏకీభవించము ఎందుకంటే 71(a) వ నియమం యొక్క నిబంధన క్రింద నోట్లోని కార్మికుడి నిర్వచనంతో చదివిన OJC నెం.632/69 లోని తీర్మానాన్ని పరిశీలిస్తే, దాని మూలం ఒరిస్సా హైకోర్టు నిర్ణయానికి కారణమని తెలుస్తుంది. నోట్ యొక్క ఉద్దేశ్యం ఏమిటో పైన పేర్కొన్న కోర్టు నిర్ణయంలో వివరించబడింది. OJC లో హైకోర్టు ఇచ్చిన తీర్పును ఇప్పుడు చట్టపరంగా మంచిదని పరిగణించలేము. మా అభిప్రాయం ప్రకారం, అద్వైత్ చరణ్ మొహంతి కేసులో కోర్టు దృష్టిని తీర్మానం వైపు ఆకర్షించకపోవడం ఎటువంటి ప్రాముఖ్యతను కలిగి లేదు.

6. అందువల్ల అప్పీలును అనుమతిస్తున్నాము, డ్రాఫ్ట్స్ మాన్ అయిన ప్రతివాదిని 60 సంవత్సరాల వయస్సు వరకు సర్వీసులో కొనసాగించాలని ఆక్షేపిత తీర్పు ద్వారా ఆదేశించినందున మేము ఈ విధంగా చేస్తున్నాము. అతను 58 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత పదవీ విరమణ చేయాల్సి ఉంటుంది. కావున, ఆక్షేపిత తీర్పు త్రోసిపుచబడినది.

7. పక్షాలు తమ సొంత ఖర్చులను భరిస్తాయి.

అప్పీలు అనుమతించబడినది.

అనువదించినవారు ARK.

అనువదించిన పేజీల సంఖ్య – 4.